నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | మార్చి 16, 2024 | www.navatelangana.com

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్లో ఉచిత కోచింగ్ కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ మైనార్టీ సంక్షేమ శాఖ హైదరాబాద్ సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ 2024- 25 సంవత్సరానికి గాను మైనారిటీస్ అభ్యర్థులకు ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, బౌద్ధులు ,పారసిల కు ఉచిత కోచింగ్ అందిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎస్ పద్మావతి , కాజా కుతుబుద్దీన్ తెలిపారు. దరఖాస్తులను ఈనెల 15 నుంచి ఏప్రిల్ 12 వరకు వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయని ఏప్రిల్ 28న స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక ఉంటుందని తెలిపారు. అర్జీదారు ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉండాలని కుటుంబ వార్షిక ఆదాయం 2 లక్షలకు మించి ఉండరాదని ఇట్టి శిక్షణకు 100 సీట్లలో మహిళ అభ్యర్థులకు 33.33 వికలాంగులకు ఐదు శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని మరిన్ని వివరాలకు మా ఫోన్ నెంబర్ 04023236112 సంప్రదించాలని వారు తెలిపారు. ఆన్లైన్లో www.tmreistelangana.cgg.gov.in ద్వారా దొరకాసులు స్వీకరించబడతాయని తెలిపారు

కత్తెపల్లి కి నేడు ఎమ్మెల్యే రాక



ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని కత్తెపల్లి గ్రామానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వస్తున్నట్లు ఆత్మకూరు మండల అధ్యక్షులు ఆర్ పరమేష్ ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా ఒక ప్రకట నలో పేర్కొన్నారు. శనివారం ఉదయం తొమ్మిది గంటల కు కత్తెపల్లి గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాల యంకు శ్రీశైలం పీఠాధిపతి రావ డం జరుగుతున్నది. కావున కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, హాజరవుతున్నారు ,కావున ముఖ్య కార్యకర్తలు ,మండల అధ్య క్షులు ,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతి నిధులు, బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ ,యూత్ కాంగ్రెస్ నాయకులు ,మహిళా కాంగ్రెస్ నాయకులు రావాలని కోరారు.

మోడీ హామీకి పదేండ్లు

- పాలమూరు పై నజర్
- నేడు పాలమూరులో పర్యటన
- హామీ ఇవ్వరు మాట తప్పరు
- పాలమూరు రంగారెడ్డి పై జాతీయ హోదా ప్రకటన వచ్చేనా
- పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తారా
- మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రధాని మోడీ వస్తున్న సందర్భంగా నవ తెలంగాణ ప్రత్యేక కథనం

ప్రధాని మోడీ జిల్లాకు వస్తున్న సందర్భంగా 2019 మార్చి 29న ఎన్నికల ప్రచారానికి పాలమూరుకు వచ్చి చేసిన ప్రసంగాన్ని ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటున్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఎన్నికలకు ముందు వస్తారు. ఎన్నికల సమయంలో వచ్చి జాతీయ రాజకీయాలు మాట్లాడడం తప్ప పాలమూరు అభివృద్ధిపై పల్లెత్తు మాట మాట్లాడరు.రాష్ట్ర విభజన సందర్భంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ హోదాగా గుర్తిస్తామని కేంద్ర ప్రభుత్వం మాట ఇచ్చింది. నేడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి మోడీ వస్తున్న సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారనే ఆశలు పెంచుకున్నారు. దశాబ్ద కాలం పరిపాలించిన మహబూబ్‌నగర్ జిల్లా ప్రజల ఆర్థిక పరిస్థితులు ఏమాత్రం మెరుగు కాలేదని పలు పార్టీలు ప్రజా సంఘాలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి.




నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర విభజన తర్వాత జరిగిన రెండు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జరిగిన భారత ప్రధాని మోడీ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని చెప్పారు. ప్రధానంగా కేంద్ర మంత్రిగా ఉన్న సుష్మా స్వరాజ్ పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని జాతీయ హెూదాగా గుర్తిస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత రెండు సార్లు మహబూబ్నగర్ జిల్లాకు ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన మోడీ సైతం ఆమె ఇచ్చిన మాటను బలపరిచారు. ఇప్పటివరకు జాతీయ హోదాపై కేంద్రం మాట్లాడకపోగా రాష్ట్ర పాలకులు సైతం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మించడంలో వివక్ష చూపుతున్నారు.పాలమూరు యువత నిర్వీర్యం కాకూడదని ఉపాధి కోసం పారిశ్రామిక



కారిడార్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రైల్వే కేంద్రీయ బ్యాంకింగ్ పోస్టల్ కేంద్రీయ పాఠశాలల ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేస్తామన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా భారతీయుని ఆరోగ్యం పదిలంగా ఉండడానికి ఇచ్చిన ఈ పథకం పేదలకు ఏమాత్రం అవగాహన ఉండడం లేదు. ఉజ్వల గ్యాస్ పథకం ద్వారా పేదలందరికీ ఈ పథకాన్ని వర్తించేలా చేశామని చెప్తున్నారు. 15వ క్రితం 500 ఉన్న గ్యాస్ బండకు ఇప్పుడు 1200లకు చేరింది. ఆవాసం లేని ప్రతి పేదోడికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద సొంత ఇంటి నిర్మాణం చేసి ఇస్తామన్నారు. ఇచ్చిన హామీలకు ఏళ్ల కావస్తున్న అభివృద్ధి. కాగితాలలో ప్రణాళికలు రచిస్తూ పేదల జీవితాలను ఆడుకుంటున్నారు. నాగర్ కర్నూల్ ,వనపర్తి ,నారాయణ పేట జిల్లా లకు రైల్వే వ్యవస్థ లేదు. కేంద్ర బడ్జెట్లో కొత్త రైల్వే వ్యవస్థ కోసం నిధులు కేటా యిస్తామని చెబు తున్నప్పటికీ ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. ప్రతి జిల్లాకు ఒక నవోదయ పాఠశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు తప్ప ఇప్పటికీ ఏ జిల్లాలో నవోదయ పాఠశాల లేదు. నాగర్ కర్నూల్ జిల్లా వట్టెంలో నడుస్తున్న నవోదయ పాఠశాలకు ఇంకా ఆధునిక వ్యవస్థ ఏర్పాటు చేయాల్సింది. ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు అనేక అవకా శాలున్నాయి. కాగి తపు పరిశ్రమ సున్నం బీడీ చేనేత కాటన్ తదితర పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి మౌలిక వనరులున్నాయి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై ఆధారపడకుండా నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తేనే నిరుపేదలకు ఉపయోగకరంగా ఉంటుంది. రాష్ట్ర ఖజానాకు కేంద్రం నిధులు మళ్లిస్తే ప్రాధాన్యత రంగానికి ఖర్చు పెట్టడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా భారత ప్రధాని మోడీ వలసల జిల్లా కరువు కాటకాలకు నిలయమైన పాలమూరు జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసి దేశంలోనే ఒక మోడల్ జిల్లాగా అభివృద్ధి చేయాలని పలు ప్రజా సంఘాలు పార్టీలు కోరుతున్నాయి.



ప్రజల ప్రేమ, ఆప్యాయతను మరిచిపోలేను

- ఎంపీగా గెలిపిస్తే ప్రజలకు సేవకుడిలా పనిచేస్తా
- సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

పాలమూరు న్యాయయాత్రకు ప్రజలు చూపించిన ప్రేమ, ఆప్యాయత, విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకొని కల్వకుర్తి నియోజకవర్గంలోని స్వగ్రామం శేరిఅప్పారెడ్డిపల్లిలో ఉన్న నా ఓటుతోపాటు నా భార్య ఆశ్లేష రెడ్డి ఓటును మహబూబ్నగర్ పట్టణానికి బదాలాయింపు చేసుకున్నట్లు సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి నుంచి మహబూబ్‌నగర్‌కు ఓటు బదలాయించడానికి జిల్లా కేంద్రంలో అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం దరఖాస్తు అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆదరణ, నమ్మకాన్ని మరిచిపోలేనని అన్నారు. పార్టీ కార్యకర్తలు నన్ను కంటికి రెప్పలా చూసుకుంటున్నారని, వారి రుణం తీర్చుకుంటానని తెలిపారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించి ఎంపీగా గెలిపిస్తే పూర్తి సమయాన్ని నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి, ప్రజలకు కేటాయిస్తానని తెలిపారు. ఆయన వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్ ఉన్నారు.



జాతీయ సదస్సులో ' భీంపల్లి శ్రీకాంత్ '

నవతెలంగాణ- మహబూబ్ నగర్

పాలమూరు జిల్లాకు చెందిన డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ జాతీయ సదస్సులో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ సౌజన్యంతో హైదరాబాద్ లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. " తెలంగాణ అస్తిత్వం - ఉద్యమ కవితా సంకలనాలు " అనే అంశంపై భీంపల్లి శ్రీకాంత్ ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ సందర్భంగా వచ్చిన వివిధ తెలంగాణ ఉద్యమ కవితా సంకలనాల గురించి సవివరంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్రసింగ్, డాక్టర్ కె.యాదగిరి, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రస్తుత తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ తెలంగాణ విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ కరిమిళ్ళ లావణ్య, డాక్టర్ గంటా జలందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. జ్యోత్స్నప్రభ, సదస్సు కన్వీనర్ డాక్టర్ కె.సురేష్, కో ఆర్డినేటర్ డాక్టర్ చింతల రాకేష్ భవాని తదితరులు పాల్గొన్నారు.

ఏవోకు కేవీపీఎస్ నాయకుల వినతి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కోయిలకొండ మండలం కొత్తపల్లి గ్రామంలో దళిత శివ స్వాములను గుడిలోకి రానివ్వకుండా గుడికి తాళం వేసి కులం పేరుతో దూషించిన వారిపైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ం కుర్మయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు మండల మాణిక్యం రాజు, టౌన్ అధ్యక్షులు ఏ సత్యం అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఏవోకు కేవీపీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్ర ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా శివ మాల వేసిన దళిత శివ స్వాములు మాల రాజు, బ్యాగరి రాములు, చిన్న రాములు, బ్యాగరి దాసు, మాల ఆంజనేయులు, రాములు, మార్చి 1వ తేదీన ఆంజనేయ స్వామి గుడి శివాలయం దగ్గరికి స్వాములు వారి బంధువులు ఇరుముడి విడవడానికి వెళితే అదే గ్రామానికి చెందిన ఆధిపత్య కులాల వాళ్ళు కురువ మోహన్, చెన్నయ్య, వెంకటరెడ్డి, తెలుగు ఆంజనేయులు, మున్నూరు వెంకట్ రాములు, మున్నూరు భీమిరెడ్డి, తదితరులు కలిసి దళితులను గుడిలోకి రానివ్వకుండా గుడికి తాళం వేసి అవమానపరిచారన్నారు. మీరు గుడిలోకి వస్తే మా వాళ్ళు ఒక్కొక్కరి చనిపోతారని బెదిరించారని తెలిపారు. కావున దళితులను కులం పేరుతో దూషించి గుడికి తాళం వేసి గుడిలోకి రానివ్వకుండా చేశారన్నారు. అలా చేసిన వారిపైన ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని వారు కోరారు. జిల్లా మొత్తం అందోళన చేస్తామని నేషనల్ కమిషన్ ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు రాము

నవతెలంగాణ- హన్వాడ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషకరమని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాము ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు గత ప్రభుత్వాలు ఆర్యవైశ్యులను పట్టించుకోలేదన్నారు. అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ మొన్నయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రమాదంలో రాజ్యాంగం

- బీఎస్పీ, బీఆర్ ఎస్ కలయిక
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు వల్ల భారత రాజ్యాంగం ప్రమాదంలో పడింది. మతత శక్తులను ఓడించడానికి కలిసి పోటీ చేస్తున్న టిఆర్ఎస్ బీఎస్పీ కలయికను రాష్ట్ర ప్రజల స్వాగతించాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్రాన్ని ప్రశ్నించిన రాజకీయంగా ఎదిగిన ఈ డీసీ బీఐ సీఐడీ పేరుతో దాడులకు పాల్పడడం ప్రజాస్వామికమన్నారు. కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలతో గరడి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీలకు వ్యతిరేకంగా మారిన కేంద్రంలోని బడేబాయి రాష్ట్రంలో చోటే బాయ్ విధానాలు ఒకటేనని ఆయన విమర్శించారు. టీఆర్ఎస్ బీఎస్పీల ఒప్పందం చారిత్రా త్మకమని రాష్ట్రంలో అవినీతి అక్రమాలకు నియంత్రించే విధంగా వ్యవహరి స్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య బద్ధ పాలనకై యువకులు మహిళలు విద్యార్థులు మేధావులు ఉద్యోగులు పార్లమెంట్ అభ్యర్థులుగా ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో బీఎస్పీ జిల్లా నాయకులు కొత్త పెల్లి కుమార్ పృథ్వీరాజ్ రాంచందర్ పాల్గొన్నారు.

ఘనంగా కాన్సీరాం జయంతి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

పట్టణంలో తెలంగాణ చౌరస్తాలో మాదిగ జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా కాన్సీరాం జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదిగ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మిట్ట యాదన్న హజరై మాట్లాడుతూ మాదిగ జేఏసీ చేస్తున్నటువంటి కార్యక్రమాలు మహనీయుల కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. భారత దేశంలో బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాస్తే ఆ రాజ్యాంగం ద్వారా రాజ్యం తేవచ్చని నిరూపించిన గొప్ప మహానుభావుడు కాన్సిరాంని కొనియాడారు. జనాభాలో ఎక్కువగా ఉన్నటువంటి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి మాయావతి అనే ఒక మహిళను నాలుగు సార్లు ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్సిరాంది అని గుర్తు చేశారు.ఈ సాధన కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కొన్ని వేల కిలోమీటర్లు భారతదేశ మొత్తం సైకిల్ యాత్ర చేస్తూ బహుజన సమాజాన్ని చైతన్య పరుస్తూ కఠోర శ్రమ ద్వారానే ఇది సాధ్యమై ందన్నారు.ఉద్యోగస్తులు యువకులు కాన్సిరాం బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. సందర్భంగా జడ్చర్ల అసెంబ్లీ నియోజక వర్గానికి సంజీగారి సంతోష్ కుమార్ ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మిట్ట యాదన్న చేతుల మీదుగా నియామక పత్రాన్ని జడ్చర్ల అసెంబ్లీ మాదిగ జేఏసీ అధ్యక్షులుగా నియమించారు. కార్యక్రమంలో మాదిగ జేఏ ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ,జిల్లా అధ్యక్షులు బొర్రా సురేష్ ,గోరింటా దినేష్ భూపతి, వెంకట్,మన్యం సంతోష్ కుమార్ ,వెంకటేష్ ,జయన్న చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీట్ల కేటాయింపుల్లో బీసీలను విస్మరించడమే ప్రజాస్వామ్యమా



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు సీట్ల కేటాయింపు చేయడం ప్రధాన పార్టీలు కేటాయించకపోవడం ప్రజాస్వామ్యమా అని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్ ఒక ప్రకటనలో అన్నారు.మెజార్టీ ప్రజలైన బీసీలకు పాలనలో భాగస్వామ్యంకల్పించకపోవడం సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధం కాదా! బీసీలు రాజకీయ పార్టీలఉనికినికాపాడేకాపలాదారులేనా, అని అన్ని రాజకీయ పార్టీల తీరుపై బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గు పల్లి కృష్ణ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ ర్ జిల్లా కేంద్రంలో మీడియాతో ఆయన మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికల నుండి పార్లమెంటు ఎన్నికల వరకు ఎన్నికలలో కొన్ని కులాలకే అవకాశం కల్పిస్తూ మెజార్టీ ప్రజలైన బీసీలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా వాడుకుంటూ పాలనలో భాగస్వామ్యం కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు కావాల్సింది సంక్షేమ పథకాలు కాదదన్నారు. ప్రభుత్వమరియు ప్రైవేటు రంగ సంస్థలతోపాటు రాజకీయరంగంలో కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలనిడిమాండ్ చేశారు. పార్టీ అధిష్టానం పై గౌరవంతో ఇప్పటికే రెండుసార్లు పార్లమెంటు సీటును త్యాగం చేసిన బీసీ నాయకులైన బండారు శాంతి కుమారు కు పార్లమెంటు సీటు కేటాయించకుండా, కుల బలం,ఓటు బలం లేని సామాజిక వర్గానికి చెందిన, వ్యక్తికి పార్లమెంటు సిటు కేటాయించి బీజేపీ పార్టీ తన బీసీ వ్యతిరేకతను చాటిందని, వచ్చే పార్లమెంటు,స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ శ్రేణులు,బిసి ప్రజా ప్రతినిధులు తీసి వ్యతిరేక పార్టీలకుతగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు

ఆస్పత్రికి వైద్యుల కొరత....!

- ఉన్న డాక్టర్లను డిప్యూటేషన్ లు,
- 24 గంటల వైద్యం అంతంతే...!
- పట్టించుకొని పాలకులు



నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆస్పత్రి నందు డాక్టర్ల కొరత వలన ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని ప్రజలు తెలియ పరుస్తున్నారు. ఈ ఆస్పత్రి 24 గంటలు సేవలు గలది. ఈ ఆసుపత్రికి మండలం నుంచి గ్రామాల ప్రజలతో పాటు చుట్టుపక్కల మండలాల వివిధ గ్రామాల ప్రజలు ఇక్కడికి ఎక్కువగా వైద్యం కోసం వస్తారు. ఒకప్పుడు తాలూకా కేంద్రంగా పేరు గాంచిన ఈ ఆస్పత్రికి మంచి పేరు ఉన్నది, నమ్మకంతో ఎక్కువ ప్రజలు ఇక్కడికే వస్తారు .ఇట్టి ఆసుపత్రి దాదాపు సంవత్సరం క్రితం వైద్య విధాన పరిషత్ లో కలవడం జరిగింది. కానీ అందుకు సంబంధించిన వైద్యులు గాని సిబ్బంది గానీ నియామకం చేపట్టలేదు, దీనితో ప్రస్తుతం జిల్లా ఆరోగ్య కేంద్రం నుంచి కేవలం ఇద్దరు స్పెషలిస్టులు, ఇద్దరు ఎంబీబీఎస్ డాక్టర్లతో విధులు నిర్వహిస్తున్నారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహించే వైద్యులను డిప్యూటేషన్ పై పంపడంతో ఉన్న వైద్యులకు పని భారం పెరగడంతో సరైన వైద్యం ప్రజలకు అందించడం లేదని ప్రజలు వాపోతున్నారు, అదేవిధంగా పోస్టుమార్టం కోసం మండలమే కాకుండా వివిధ గ్రామాల నుంచి కూడా పోస్టుమార్టం నిర్వహించుటకు ఇది ఒకటే ఉన్నందున, 24 గంటల వైద్యులు తప్పక అవసరం పడుతుంది. కావున వైద్యుల నియామకం చేపట్టి పూర్తి సిబ్బందిని నియమించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

వడ్డెరలను ఆదుకోవాలి

నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన వడ్డెర సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్డే గోపాల్ శుక్రవారం నియోజకవర్గ కేంద్రం మక్తల్ పట్టణంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి వడ్డెర సంఘం తరపున వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వడ్డెరలు ఆర్థికంగా వెనకబడి ఉన్నారని వారిని ప్రభుత్వం ఆదుకో వాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో కానాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మన్న, రవీందర్,భగవంతు,చెన్న రా య ు డ ు , బా బ ు ,తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ - ఆత్మకూరు

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆత్మకూరు మండల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో శుక్రవారం చేసుకున్నది. ఎస్సై నరేందర్ తెలిపిన వివరాలు ప్రకారం దేవరపల్లి గ్రామానికి చెందిన మహేష్(35). గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతూ ఉండేవి. ఇట్టి విషయంపై అనేకసార్లు పెద్ద మనుషుల సమక్షంలో సర్ది చెప్పి సంసారం కొనసాగించడం జరిగిందన్నారు. అయితే సోమవారం శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో నిచ్చెనకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని చనిపోయినట్లు తెలిపారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ -ఆత్మకూరు



అమరచింత మండల పరిధిలోని నందిమళ్ళ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాబుబ్ సాబ్ గారి భార్య మన్నిబి చనిపోయారు. స్థానిక నాయకుల ద్వార మన్నిబి మరణ వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యుబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాబుబ్ గారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మక్తల్ నియోజక వర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, టీపీసీసీ కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మెన్ కేశం నాగరాజు గౌడ్ తెలిపారు.వీరి వెంట బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోసిరిగారి విష్ణు ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హన్మంతు నాయక్ ,వెంకట్ రెడ్డి ,శ్రీధర్ రెడ్డి ,డాక్టర్ రాజు, రాజసింహ రెడ్డి గారు,మున్నెప్పా , మైనుద్దిన్ నందిమళ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

డీడబ్ల్యు ఓ లక్ష్మీబాయికి అంగన్వాడీల వినతి



నవతెలంగాణ -వనపర్తి

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి డి.డబ్ల్యూ.ఓ లక్ష్మి బాయికి వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ పాఠశాలల వలె ఒకపూట అంగన్వాడీ కేంద్రం నడిపేందుకు అనుమతించాలని, ప్రభుత్వ పాఠశాలకు ఇచ్చినట్లుగానే మే నెల అంతా టీచర్లకు, హెల్పర్లకు ఒకేసారి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాడయిన ఫోన్లతో ఫ్యామిలీ సర్వే చేయలేమ ని ల్యాప్టాప్ లు ఇచ్చాకే ఫ్యామిలీ సర్వే చేస్తామని డిమాండ్ చేశారు. 8నెలల రూమ్ రెంట్లు వెంటనే చెల్లించాలని కోరారు. సిలిండర్ బిల్లులు,మూడు సంవత్సరాల ఈవెంట్స్ డబ్బులు వెంటనే చెల్లించాలని వినతిపత్రంలో తెలిపారు. ప్రభుత్వానికి పంపుతానని ప్రభుత్వం ఇచ్చే ఆదేశాల ప్రకారం నడుచుకుంటామని డి డబ్ల్యు ఓ లక్ష్మి బాయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్టాంజనేయులు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి. కవిత, జి.జ్యోతి ,జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర నాయకులు సత్యనారాయణ చారి



నవతెలంగాణ- వనపర్తి

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు సత్యనారాయణ చారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లావిశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర నాయకులు సత్యనారాయణ చారి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పరమేశ్వరాచారి పాల్గొని ప్రసంగించారు. విశ్వబ్రాహ్మణ జాతికి గత టీఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా 250 కోట్లు బడ్జెట్ రిలీజ్ చేస్తామని, చెప్పి ఏ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. మొన్న జరిగిన ఎలక్షన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు రేవంత్ రెడ్డి గారిని కలిసి వినతి పత్రం ఇచ్చిన సందర్భంలో మీ విశ్వబ్రాహ్మణులకు కచ్చితంగా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే విశ్వబ్రాహ్మణ జాతికి న్యాయం జరుగుతుందని ఆలోచనలో కాంగ్రెస్కు సపోర్టు చేశామన్నారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మిగతా వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నారు కానీ విశ్వబ్రాహ్మణ జాతికి నేటి వరకు విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసే ప్రస్తావన సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించకపోవడం బాధాకరమైన విషయమన్నారు. విశ్వబ్రాహ్మణ జాతిలో ఉండే పంచ వృత్తుల వారికి కుల వృత్తులను నడవక చాలా ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. ఇప్పటికైనా ముఖ్య మంత్రి విశ్వబ్రాహ్మణ జాతిని గుర్తించి విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మనయాచారి సత్యనారాయణ చారి విష్ణు చారి మురళీధర్ ఆచారి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాన్సీరాం 90వ జయంతి



నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో శుక్రవారం బహుజన్ సమాజ్ పార్టీ స్థాపించిన కాన్షీరాం 90వ జయంతిని వనపర్తి బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమన్నారు. అందుకుగాను ఆయన ఈ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. చట్టసభల్లోకి వెళ్లడానికి, మన హక్కులను పొందేందుకు మంచి మార్గమని వారన్నారు. ఈ సమాజంలో బహుజనులపై జరుగుతున్నటువంటి అనేక మైనటువంటి వాటిని పరిష్కరించాలంటే ఏకైక మార్గం బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావడమేనని వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కేశపాగ గౌతం గంధం శివ కిరణ్ కుమార్ గంధం భరత్ కుమార్ గొర్ల హరీష్ కొమ్ము మహేష్,గంధం వంశీ, జి రవి, జి రాజు, జి అంజి, పాల్గొన్నారు.

నైపుణ్య అభివృద్ధితోనే ఉన్నత ఎదుగుదల

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





నవతెలంగాణ- వనపర్తి

ఏ రంగంలోనైనా ఉన్నతంగా రాణించాలంటే అందుకు తగ్గ తెలివి తేటలు, నైపుణ్యాలు, వ్యక్తిత్వం పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు.వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో రెండవ బ్యాచ్ ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో విద్యార్థుల ల్యాంప్ లైటింగ్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు తమ వృత్తి పట్ల దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు తమ వృత్తిలో బాగా రాణించాలంటే తెలివి తేటలు, నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం చాలా ముఖ్యమని ఉద్బోధించారు. ఆస్పత్రికి వచ్చే రోగి దనికుడైన పేద వాడైన ఇద్దరికీ సమాన సేవలు అందించాలని సూచించారు. వారిలో మనోధైర్యాన్ని నింపడమే కాకుండా జబ్బును నయం చేసే కీలక పాత్ర నర్సులది అని తెలిపారు. కాబట్టి, నర్సింగ్ రంగంలో ఉండేవారి సేవలు ఎంతో ముఖ్యమని కలెక్టర్ కొనియాడారు. కరోనా కష్టకాలంలో నర్సుల సేవలు ఎంతో కీలకంగా నిలిచాయని గుర్తుచేశారు. ఏ రంగంలో అడుగుపెట్టినా ఆ వృత్తిలో ఉన్న విలువలను ఆకళింపు చేసుకుని పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలను పుణికిపుచ్చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థికి తరగతి గదిలో నేర్చుకునే విషయాలతో పాటు క్షేత్ర స్థాయిలో వెళ్లి నేర్చుకునే ప్రాక్టికల్ శిక్షణ ఎంతో ముఖ్యమని చెప్పారు. శిక్షణలో ఉన్నప్పుడు మనకు ఏదైనా తెలియని విషయం ఉంటే తెలిసిన వారి నుంచి అడిగి నేర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి భాషా నైపుణ్యాలు సైతం చాలా ముఖ్యమని తెలుగుతో పాటు ఇంగ్లీష్ భాషలో నైపుణ్యం సాధించాలని విద్యార్థులకు సూచించారు. డీపీఆర్వో సీతారం మాట్లాడుతూ నర్సింగ్ అనేది సేవాభావంతో కూడిన గొప్ప వృత్తి అని అన్నారు. ఒక రోగికి జబ్బును నయం చేయడంలో డాక్టరు తో పాటు నర్సులదీ కీలక పాత్ర ఉంటుందన్నారు. కాబట్టి రోగికి చికిత్స చేయడంలో చక్కటి నైపుణ్యం సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఇంద్ర ఝాన్సీ బాయి, అడ్మిన్ విభాగం సిబ్బంది శ్రీధర్ రెడ్డి, రవీందర్, లెక్చరర్లు ప్రవీణ్, సరస్వతి, ఇతర సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కళాశాల ప్రిన్సిపాల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు

అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ- వనపర్తి

వేసవి నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో గ్రామ పంచాయతీల్లో తాగునీటి సమస్యల పరిష్కారం సహా ఇతర అంశాలపై జడ్పీ సీఈవో యాదయ్యతో కలిసి డీఆర్డీవో, డీపీవో శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లో తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో చేతి పంపులు, బోరు బావులకు సంబంధించి ఏవైనా మరమ్మత్తులు చేసేది ఉంటే ఈ నెల 18వ తేదీలోగా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పంపు సెట్ల మరమ్మత్తుల కోసం నిధులు అవసరమైతే మండల ఇంజనీర్ల ద్వారా అంచనా తయారు చేసి పంపాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలోని వనపర్తి, పెబ్బేరు సహా పలు మండలాల్లో లేబర్ టర్నౌట్(కూలీల హాజరు) తక్కువగా ఉందని, దాన్ని మెరుగు పరిచే దిశగా సిబ్బంది పని చేయాలని చెప్పారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలకు ఏపీవోలు ఇతర సిబ్బందితో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి లేబర్ టర్నౌట్ పెంచేవిధంగా పని చేయాలని చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీలో వంద మంది హాజరు అయ్యేటట్లు చూడాలన్నారు. త్వరలోనే నర్సరీలను అటవీ సిబ్బంది ద్వారా పరిశీలన చేయడం జరుగుతుందని చెప్పారు. ఇంటి పన్నులను సేకరణ కొన్ని మండలాల్లో మెరుగ్గా ఉందని, పెద్దమందడి, శ్రీరంగాపూర్, వనపర్తి, పాన్గల్ మండలాల పరిధిలో కూడా ఇంటి పన్ను సేకరణ సోమవారం వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, డీఆర్డీవో ఉమాదేవి, డీపీవో రమణ మూర్తి, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, డీఎల్ పీవో, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.



భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

- అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎం నగేశ్



నవ తెలంగాణ - వనపర్తి

విద్యార్థులంతా భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా ఉన్నతంగా ఎదగాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎం నగేశ్ సూచించారు. శుక్రవారం పెద్దమందడి మండలం మోజర్లలో 63, 64 పోలింగ్ స్టేషన్ల సందర్శన అనంతరం జడ్పీ పాఠశాలకు ఆకస్మికంగా వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారిన వేళ అదనపు కలెక్టర్ విద్యార్థిగా మారి తరగతి గదిలో కూర్చుని పాఠాలను విన్నారు. అనంతరం ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందించి వారిలో ఒకరికి నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా ఉన్నతంగా ఎదగాలని సూచించారు. గొప్పగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆధారాలు ఉంటే చూయించండి

- తప్పుడు ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తా
- క్లాస్ వన్ కాంట్రాక్టర్ జిల్లా సగర సంఘం అధ్యక్షులు తిరుపతయ్య సాగర్



నవ తెలంగాణ- వనపర్తి రూరల్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో డబ్బులు ఇచ్చామంటూ తప్పుడు ఆరోపణలు చేసి జిల్లా పోలీసు అధికారికి ఫిర్యాదు చేసిన వారిపై పరువు నష్టం దావా కేసు వేస్తాను అని వనపర్తి జిల్లా సగర సంగం అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ అన్నారు. శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాల్లో క్లాస్వన్ గ్రేడ్ కాంట్రాక్టర్ లైసెన్స్ కలిగి ఉన్న తిరుపతయ్య సాగర్ వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టేందుకు టెండర్ రావడం జరిగిందని చెప్పారు. 2022 సంవత్సరంలో రావడం జరిగిందన్నారు. ఈ టెండర్ ఇండ్లకు సంబంధించినవి అన్నిటిని పురోగతిలో పెడుతూ ఉంటే కొందరు పడి రాక.. నాపై అక్రమ ఆగడాలకు తెర లేపారని ఆయన ఆరోపించారు. ఇండ్లలో అవకతవకలుంటే ప్రశ్నించాలి కానీ నిజాలు తెలుసుకోకుండా నాపై జిల్లా ఎస్పీకి ఫీర్యాదు చేయడం సరికాదన్నారు. 20 ఇండ్లకు నిర్మాణానికి గాను ఒక కోటి 80 వేల రూపాయలు వ్యయంతో టెండర్ రావడం జరిగిందన్నారు.ఇప్పటివరకు 75 లక్షలు పెట్టి కట్టడం జరిగిందని కానీ ఇండ్ల పైన ప్రభుత్వపరంగా ఏ లబ్ది జరగలేదని తెలిపారు. కానీ కొందరు వ్యక్తులు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పత్రికలలో రెండు కోట్ల 80 లక్షల అవినీతి చేశారంటూ వార్తలు ప్రచురించడమే కాకుండా వనపర్తి జిల్లా పోలీస్ అధికారి ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయంపై పోలీసు అధికారులకు వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చిందని పలు జిల్లాల్లో క్లాస్ వన్ గ్రేడ్ కాంట్రాక్టర్ లైసెన్స్ కలిగి ఉన్న తనపై తప్పుడు ఆరోపణలు చేసి తన వృత్తికి ఆటంకం కలిగించే మానసిక క్షోభకు గురిచేసిన వ్యక్తుల వారిపై పరువు నష్టం దావా కేసు వేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఆర్బి ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకా సత్యం సాగర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ సాగర్ , జిల్లా ఉపాధ్యక్షులు చీర్ల జనార్ధన్ సాగర్, మరికుంట చంద్రయుడు సాగర్, పెబ్బేరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్ గెలుపు కోసం కృషి చేద్దాం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

నాగర్ కర్నూల్ బీఆర్ఎస్.బీఎస్పీ ఉమ్మడి అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడాని నేను స్వాగతిస్తున్నానని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి హక్కులు కాపాడుకోవడానికి ఈ పొత్తు దోహదం చేస్తుందని ఆర్ఎస్పి గెలుపు కోసం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. 100 రోజుల కాంగ్రెస్ అసమర్ధ పాలనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్దామని,ఈ ప్రభుత్వం రుణమాఫీ అటకెక్కిందని రైతు భరోసా ఆగిపోయిందన్నారు. మహిళలకు నెలకు 2500 ,నిరుద్యోగులకు 4000 భృతి పథకాల ఉసెత్తడం లేదని ఆయన అన్నారు .కేసీఆర్ ప్రభుత్వం భర్తీ చేసినటువంటి 30 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు అందజేసి తామే ఇచ్చినట్లు కాంగ్రెస్ చెప్పుకోవడం సిగ్గుచేటని తెలిపారు. వ్యవసాయ రంగంలో సాగునీరు ఆగిపోయాయని తాగునీర్లకు కరువు వచ్చిందని ఈ ప్రభుత్వంలో మంత్రుల మధ్య సమన్వయం లేదని అంతర్గత కలహాలతో కాంగ్రెస్ సతమతమవుతున్నదని వారన్నారు. ఈ మంత్రులు, ముఖ్యమంత్రి పరస్పర విరుద్ధ ప్రకటనతో ప్రజలను అయోమయంలో పడేస్తున్నారన్నారు. పదేళ్లలో పచ్చబడ్డ పాలమూరు మళ్లీ బీడు భూములతో దర్శనమిస్తున్నాయని కరెంటు కోతలతో రైతులు తల్లడిల్లుతున్నారన్నారు. అర్ధరాత్రి కరెంటు కోసం రైతులు నిద్దుర కాల్చిన దుస్థితిని కాంగ్రెస్ మళ్ళీ తీసుకొచ్చిందని కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఈ మార్పులను కడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. టీఆర్ఎస్ తోనే తెలంగాణ ప్రయోజనాలు కాపాడుకోగలమన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ స్థానాన్ని గెలిపించి కేసిఆర్ కు బహుమానంగా ఇద్దామని వారు అన్నారు

బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతా

నవతెలంగాణ- వనపర్తి రూరల్

21వ వార్డు కౌన్సిలర్ దేవర పద్మా శేఖర్ బీఆర్ఎస్ పార్టీ నుంచి రాజీనామా చేశారు తిరిగి ఆమె బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని ఆమె ఒక ప్రకటనలో తెలిపార.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి అంటే మాకు ఎంతో అభిమానమని ఆయన మాతో మాట్లాడి నిరంజన్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తే భవిష్యత్తులో మీకు అంతా మంచి జరుగుతుందని ఆయన ప్రజల కోసం పాటు పడే వ్యక్తిని ఆయన నాయ కత్వంలో పనిచేస్తే మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు ఆయన నాయకత్వంలో పనిచేయడం మాకు న్యాయం జరుగుతుందన్నారు. మేము ఈ నిర్ణయం తీసుకున్నామని ఆమె తెలిపారు. తిరిగి నేను రావడానికి సహకరించిన పలుష రమేష్ గౌడ్ వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్ కౌన్సిలర్ బండారు కృష్ణ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



- డీఆర్డీఓ జిల్లా అధికారిని కూలీలు నిలదీత

ఉపాధి పనులు, వసతులు కల్పించాలి

నవతెలంగాణ- పాన్గల్

ఉపాధి పనులు పని చేసే ప్రదేశంలో అన్ని రకాలుగా వసతులు కల్పించారు కానీ ఇక్కడ వసతులు కల్పించలేదని ఒక దినపత్రికలో పాత ఫోటోలు వార్త వచ్చి గ్రామ కార్యదర్శి పై అడిషనల్ కలెక్టర్ చర్యలు తీసుకుంటా మని .ఉతురులు జారీ చేయడంతో ఆ గ్రామ ఉపాధి కూలీలు తప్పుడు సమా చారం వార్తకు గ్రామ కార్యదర్శి పై చర్య తీసుకోవడం సరైన విధానం కాదంటూ ఆ గ్రామ కూలీలు తమ గ్రామానికి శుక్రవారం వచ్చిన డి ఆర్ డి ఓ జిల్లా అధికారికి కూలీలు నిలదీశారు. గత మూడు సంవత్సరాల కిందట పాత ఫోటో సృష్టించి ఉపాధి కూలీల వస్తువులు కరువైదని వార్తకు అదనపు జిల్లా కలెక్టర్ గ్రామ కార్యదర్శి చర్యలు తీసుకుంటామని ఉత్తర్వులు జారీ చేయడం సరైన విధానం కాదని కూలీలు జిల్లా అధికారులకు నిలదీశారు. మా గ్రామాల్లో పనిచేసే ప్రదేశంలో మంచినీటి టెంట్ అన్ని వసతులు కల్పించారని కూలీలు స్వయంగానే జిల్లా అధికారికి చూయించారు. అంతేకాకుండా పని చేసే ఎండాకాలంలో పనికి తగినట్లు రూ. మూడు వందలు కూలి ఇవ్వాలని జిల్లా అధికారులు కోరారు. సందర్భంగా డీఆర్డిఓ జిల్లా అధికారి ఉమాదేవి మాట్లాడుతూ ఉపాధి కూలీలకు అన్ని వస్తువులు కల్పిస్తామన్నారు. అదేవిధంగా పనికి సరేనా కూలి ఇస్తామని వారు హామీనిచ్చారు.ఎండాకాలంలో ఎండ తీవ్రత కవడంతో కూలీలు ఉదయం7 కె కూలి పనిచేసే ప్రదేశంలో కూలీలు రావాలని కూలీలకు సూచించారు.ఉపాధి కూలీలకు అన్ని వసతులు కల్పించాలని మండల అధికారులు అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కోటీశ్వరులు, ఎంపి ఓ రఘు రాములు గ్రామ కార్యదర్శి నర్మదా ఉపాధి హామీ సిబ్బందులు అంజన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శాంతమ్మ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శనివారం | మార్చి 16, 2024 | www.navatelangana.com



కాంగ్రెస్‌లో ఎంపీటీసీ చేరిక

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి ఎంపీటీసీ రాజీనామా చేసి శుక్రవారం ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు డా.వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి కడారి రామలక్ష్మమ్మ, కుమారుడు రామస్వామి కాంగ్రెస్ పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింహా రావు, ఎంపీపీ అరుణ నర్సింహా రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు తిరుపతయ్య గౌడ్, ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్వోకి సన్మానం



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలానికి నూతనగా వచ్చిన మండల ఎమ్మార్వో శ్రీకాంత్ ను శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్త రవీందర్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మొల్గర బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీపురం సుమన్ రెడ్డి పాల్గొన్నారు.

ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా సమితి సమావేశం సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ హాజరై మాట్లాడుతూ తెలంగాణలో ఉండే దళితులు, ఆదివాసులు, గిరిజనులకు ప్రభుత్వమే సొంత స్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో మోసం చేసినట్టుగా కాకుండా అసలైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్లను పూర్తిగా నిర్మాణం చేసి ఇవ్వాలన్నారు. అదేవిధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తెలంగాణ ప్రాంతంలో ఉండే కూలీలు ఇతర రాష్ట్రాలకు వలస పోకుండా సొంత గ్రామంలోని పనులను కల్పించాలని, రోజువారి వేతనం రూ.600 దినసరి కూలి పని ప్రదేశాలలో మంచినీటి వసతులు, టెంటులు, పారలు, గడ్డపారలు, తట్టలు పని చేసిన వారం రోజులకే కూలి డబ్బులను అకౌంట్‌లో జమ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి గ్రామ పంచాయతీకి ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎంబీబీఎస్ చేసిన డాక్టర్లను నియమించాలన్నారు. పని దగ్గర ఏదైనా ప్రమాదాలు జరుగుతే వారికి ప్రమాద బీమా కల్పించాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వార్త వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోల ఏసయ్య, జిల్లా అధ్యక్షులు వి.రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మద్దిలేటి, కార్యవర్గ సభ్యులు కరీం, రామయ్య, గోవిందు, బాలపీరు ఇతరులు పాల్గొన్నారు.

ఘనంగా మాన్యవర్ కాన్సీరామ్ జయంతి



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్సిరాం 90 వ జయంతి కార్యక్రమాన్ని బి ఎస్ జే ఏ సి నాగర్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు ఆది సోమనాథ్ ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా బి ఎస్ పి పార్టీ నాయకులు శ్రీహరి నిర్వహించారు. 0ఇట్టి కార్యక్రమానికి పూలే-అంబేద్కర్ కోడేరు మండల మాజీ అధ్యక్షులు మిద్దె రామకృష్ణయ్య, బి ఎస్ పి పార్టీ నాయకులు ఆది దానయ్య, షరీఫ్ మరియు లిటిల్ సోల్జర్స్ యూత్ అసోసియేషన్ బృందం యువకులు పాల్గొని కాన్సీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు.

వరిపైర్లకు నీరు అందించాలి



- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలోని లక్ష్మాపురం గ్రామం వెంకటేశ్వర్ల చెరు వు కిందా ఉన్నా లక్ష్మాపురం, పెద్దాపురం, మొల్గర గ్రామాల రైతులు గత సంవత్సరం వచ్చిన విధంగానే ఈ సంవత్సరం కూడా కెఎల్ఐ నీళ్ల వస్తాయని ఆధారపడి చెరువు కింది గొల్ల వాగు పక్క గ్రామాల రైతులు వరి నాట్లు వేశారు. ఈసారి కెఎల్ఐ కాలువల నీరు అందక పంట చేతికి రాక ముందే సాగునీరు బందు కావడంతో గొల్ల వాగు ఎండుముఖం పట్టింది. లక్ష్మాపూర్ చెరువులో పుష్కలంగా నీళ్ల ఉన్నందున సంబంధిత అధికారులు చొరవ తీసుకొని చెరువు కిందా ఉన్నా చెక్ డ్యాములను (కాతుపలు) 15రోజులకు ఒక్కసారి నింపుతే 150 నుండి 200 వందల ఏకురాల వరి పైరు కాపాడాలని రైతులు అధికారులకు విన్నవించుకుంటున్నారు. గత సంవత్సరం కూడా యాసంగి సీజన్లలో సాగునీళ్ల కొరత ఉంటే ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకుపోయి నీళ్ల వదిలియ్యడం జరిగిందని, కనుక ఇరిగేషన్ సంబంధిత అధికారులు నీళ్ల వదిలి పోట్టకొచ్చిన చేలను కాపాడవలసిందిగా ప్రజాప్రతినిధులు, అధికారులను రైతులు కోరుతున్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు
- 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు
- ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలి
- తల్లిదండ్రులు సహకరించాలి



నవ తెలంగాణ- కందనూలు

పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు విద్యాశాఖ పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు తెలిపారు. శుక్రవారం గగ్గలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లను డీఈఓ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలో రాయాలని నీవు గోవిందరాజులు పదో తరగతి విద్యార్థులకు సూచించారు. పరీక్ష కేంద్రాల ఏర్పాటు, విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా ఉండేలా వసతుల కల్పనకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయని, పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండేలా విద్యాశాఖ చర్యలు చేపడుతోందన్నారు. విద్యాశాఖ అధికారులు పరీక్షల నిర్వహణలో భాగంగా 59మంది చీఫ్ సూపరింటెండెంట్, 59మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 527మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణలో పరీక్షలు రాసే విధంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని చెప్పారు. జిల్లాలోని 20 మండలాల్లో 10526 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. జిల్లా వ్యాప్తంగా 59 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని డీఈవో చెప్పారు. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు గంట ముందు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదు. విద్యార్థులు హాల్‌టికెట్‌లో వివరాలను పరీక్ష సమయానికి ముందే పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ద్వారా పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌కు సమాచారం అందించి పొరపాట్లను సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. విద్యార్థులు పరీక్ష జరుగుతున్న సమయంలో బయటకు రాకూడదు. పదో తరగతి పరీక్షల నిర్వహణకు 59మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, 59మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌లు, 527మంది ఇన్విజిలేటర్లు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష పత్రాలను మండల కేంద్రాల్లోని పోలీస్ స్టేషన్‌లలో భద్రపరచనున్నట్లు తెలిపారు. ప్రశ్న పత్రాలు తీసుకొచ్చి సీల్ ఓపెన్ చేయడం, సీజ్ చేసే వరకు అవకతవకలు జరగకుండా సీసీ కెమెరాలను అన్ని పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పదో తరగతి పరీక్షల నిర్వహణలో ఇన్విజిలేటర్లు, సూపరింటెండెంట్‌లు, డిపార్‌మెంట్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నమని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసుకునే విధంగా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఇన్విజిలేటర్లు మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు తీసుకురా కూడదు. సందేహాల నివృత్తికి ప్రభుత్వ పరీక్షలు నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు 7702773540 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలను ఒకరోజు ముందుగానే చూసుకోవాలి అని పరీక్షకు ఐదు నిమిషాల లేటును మాత్రమే అనుమతిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షలు నిర్వహణ అధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగరాజ్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర శెట్టి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మీటింగ్‌కు వచ్చే వాహనదారులకు గమనిక

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నవతెలంగాణ- కందనూలు



భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాగర్‌కర్నూల్ జిల్లాకు వస్తున్నం దున మీటింగ్‌కి వచ్చే పబ్లిక్ యొక్క వాహనాల పార్కింగ్ స్థలాలు, వివిధ ప్రాంతాలకు వెళ్లే మార్గాలను ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ క్రింది విధంగా సూచించారు. అచ్చంపేట వైపు నుండి, కల్వకుర్తి నుండి వచ్చే వాహనాలకు కొల్లాపూర్ చౌరస్తా దగ్గర ఉన్న గాయత్రి హాస్పిటల్ వెనకాల, సబ్‌స్టేషన్ దగ్గర ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ దగ్గర పార్కింగ్ స్థలాలు కలవు. బిజినేపల్లి నుండి, తాడూర్ నుండి వచ్చే వాహనాలకు నెల్లికొండ గేట్ దగ్గర ఉన్న వ్యవసా య మార్కెట్ నందు పార్కింగ్ స్థలం కలదు. కొల్లాపూర్ వైపు నుండి వచ్చే వాహనాలకు సఖి సెంటర్‌కి, బీఆర్ఎస్ మధ్య ఖాళీ స్థలంలో పార్కింగ్ కలదు. భూత్పూర్, బిజినేపల్లి నుండి అచ్చంపేట, శ్రీశైలం వైపుకు వెళ్లాలంటే ప్రభుత్వ ఆస్పత్రి నాగర కర్నూల్, ట్యాంక్ బండ్, తాడూర్, మంతటి చౌరస్తా అచ్చంపేట ఈ రూట్‌లో వెళ్ళాలి. భూత్పూర్, బిజినేపల్లి నుండి కల్వకుర్తికి వెళ్లాలంటే ప్రభుత్వ ఆస్పత్రి నాగర్‌కర్నూల్, ట్యాంక్‌బండ్, తాడూర్ మీదుగా వెళ్ళాలి. భూత్పూర్, బిజినపల్లి నుండి నాగర్‌కర్నూల్ మీదుగా కొల్లాపూర్ వెళ్ళాలంటే నాగర్‌కర్నూల్ టౌన్‌లో నాగనూల్ చౌరస్తా నుండి, నాగనూలు గ్రామం, వనపట్ల గేట్ నుండి కొల్లాపూర్ వెళ్ళాలి. కొల్లాపూర్ నుండి నాగర్‌కర్నూల్ మీదుగా బిజినేపల్లి, భూత్పూర్‌కి వెళ్లాలం టే యపట్ల గేట్ నుండి లెఫ్ట్ తీసుకొని, నాగనులు గ్రామం, నాగనూల్ చౌరస్తా, నాగర్‌కర్నూల్ బస్టాండ్ మీదుగా వెళ్ళాలి. అచ్చంపేట నుండి భూత్పూర్, మహబూబ్ నగర్‌కి వెళ్లాలంటే మంతటి నుండి తాడూరు, ఉయ్యాల వాడ, బిజినపల్లి మీదుగా వెళ్లాలి. కావున వాహనదారులు గుర్తించుకోవాలని ఎస్పీ తెలిపారు.

ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు ఇళ్ల స్థలం పంచాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ -బల్మూరు

మండల కేంద్రంలోని గోదల్ వైపున వెళ్లే రోడ్డు మార్గాన ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని 26 సర్వే నెంబర్‌లో పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం పట్టాల పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎం.శంకర్ నాయక్ మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం హాయంలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇల్లు నిర్మాణం చేసుకుంటే నిర్మాణం చేసుకోనియకుండా అడ్డుకొని ఇచ్చిన ప్లాట్లను రద్దు చేయడం దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యొక్క అహంకారానికి తెలంగాణ పేద ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో వచ్చి మూడు నెలలు కావస్తుంది. ఇప్పటికైనా బల్మూర్ మండల కేంద్రంలో గోదాల్ రోడ్డు వైపున వెళ్లే మార్గాన ఉన్న ఐదు ఎకరాల భూమిని ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు పంచి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలని వారు డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు పంచకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను గుర్తించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండీ.లాల్ మహమ్మద్, సీనియర్ నాయకులు బాలీశ్వరయ్య, గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు, సీపీఐ(ఎం) నాయకులు బాబర్, మాసయ్య, రాజు, తదితరులు ఉన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- ఆస్పత్రుల ఏజెన్సీ కాంట్రాక్టర్ల అవినీతి అక్రమాలపై విచారణ జరిపి ఏజెన్సీల గుర్తింపు రద్దు చేయాలి
- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.నరసింహ



కందనూలు : జిల్లా పరిధిలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ సమక్షంలోని అచ్చంపేట ఏరియా ఆస్పత్రి, లింగాల, అమ్రాబాద్, ఉప్పునుంతల, కల్వకుర్తి, కొల్లాపూర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు చెల్లించాల్సిన 8 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, కార్మికుల వేతనం పీఎఫ్, ఈఎస్ఐలలో అక్రమాలకు పాల్పడుతున్న వివిధ ఏజెన్సీలపై విచారణ జరిపి చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.నరసింహ, రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్‌లు శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ జాయింట్ సెక్రెటరీ ఎం.శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిధిలోని ఏరియా సామాజిక ఆస్పత్రుల్లో పనిచేస్తున్న పారిశుధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు 8 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, దీనితో కార్మికులు అష్ట కష్టాలు పడుతూ అప్పుల ఊబిలోకి వెళ్లారని మండిపడ్డారు. 8 నెలలకు వేతనాలు చెల్లించకపోతే కార్మికుల పరిస్థితి దయానీయంగా మారిందని వాపోయారు. ఆస్పత్రుల పారిశుద్ధ నిర్వాణ కోసం ఎంపికైన వివిధ ఏజెన్సీలు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ఇష్టారాజ్యంగా వేతనా లు పీఎఫ్, ఈఎస్ఐ చెల్లిస్తున్నారన్నారు. ముఖ్యంగా లింగాల, ఉప్పునుంతల, అమ్రాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రాల ఏజెన్సీ కాంట్రాక్టర్లు కేవలం కార్మికులకు రూ.8వేల వేతనం రూ.600 పీఎఫ్ చెల్లిస్తున్నారని, కల్వకుర్తి, కొల్లాపూర్ ఆస్పత్రులలో రూ.10వేల వేతనం ఇస్తున్నారని, కానీ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం రూ.15,600లో పీఎఫ్ రూ.3,023, ఈఎస్ఐ రూ.484 చెల్లించాలన్నారు. వైద్య విధాన పరిషత్ కమిషనర్ స్పష్టమైన ఆదేశాలతో కూడిన సర్కులర్ ఇచ్చిన కాంట్రాక్టర్ పరిగణలోకి తీసుకోకుండా కార్మికుల వేతనాలలో పీఎఫ్, ఈఎస్ఐల చెల్లింపులో భారీ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికే అనేక పర్యాయాలు డీసీహెచ్ఎస్, జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని అనేక రూపాల్లో కార్మికులు ఆందోళనలు చేసినా కాంట్రాక్టర్ల అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వెయ్యలేకపోతున్నారన్నారు. కాంట్రాక్టర్ల అవినీతిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఏజెన్సీల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలి

- కుంభం మల్లేష్ గౌడ్ డిమాండ్

నవతెలంగాణ- కందనూలు

భారతదేశ జనాభాలో 56 శాతానికి పైగా బీసీ జనాభా కలిగిన దేశంలో జనాభా ప్రతిపాదికన బీసీలకు చట్టసభలలో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో బీసీ కార్యాలయంలో జరిగిన బీసీ ముఖ్య నాయకుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఉమ్మడి పాలమూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాళ్ల నిరంజన్ పాల్గొని బీసీలకు సంబంధించిన పలు సమస్యలపై సంయుక్తంగా సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గత 40ఏండ్ల నుంచి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య బీసీలకు చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలనీ అనేక ఉద్యమాల చేపట్టి దేశవ్యాప్తంగా బీసీలను చైతన్యపరిచారన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాగర్‌కర్నూల్ పర్యటన సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ నాగర్‌కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ సంయుక్త ప్రకటనలో భాగంగా బీసీలకు చట్టసభల్లో జనాభా ప్రతిపాదికన 56శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో బీసీ కుల గనణ జరపాలని పై మూడు డిమాండ్లపై నాగర్‌కర్నూల్ సభా వేదిక నుంచి బీసీలకు స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ములింటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, తిరుపతయ్య పబ్బతి శ్రీనివాసులు, రైతు విభాగం అధ్యక్షులు నిరంజన్ యాదవ్, బీసీసేన పట్టణ అధ్యక్షులు కోట్ర శ్రీనివాసులు, శ్రీకాంత్, కాళ్ల చైతన్య, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చిన తర్వాతే.. ప్రధాని జిల్లాకు రావాలి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ- కల్వకుర్తి

గత పార్లమెంటు ఎన్నికలలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇస్తానని హామీ ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన మాట తప్పారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పాలమూరు రంగారెడ్డి పథకానికి జాతీయ హోదా ఇచ్చిన తర్వాతే ప్రధానమంత్రి ఉమ్మడి జిల్లాలో పర్యటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలలో ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేసే నైజం ప్రధాని నరేంద్ర మోడీదని మండిపడ్డారు. 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాలమూరు జిల్లాకు చేసిన మేలు ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. 2014, 19 పార్లమెంట్ ఎన్నికలలో ఉమ్మడి జిల్లాకు ఇచ్చిన హామీలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పూర్తిగా తుంగలో తొక్కారని ఈ ఎన్నికలలో ఆయనకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇప్పటికే 60 శాతానికి పైగా అమలు చేసిందని గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లాలో రెండు స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధిస్తారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను ప్రజలు బహిష్కరించాలని కోరారు.

ఇప్పటికైనా బీజేపీ నాయకులు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇప్పించాలని కోరారు.



సీఎంను కలిసిన మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీపీ



నవ తెలంగాణ-పెద్దకొత్తపల్లి

హైదరాబాదులోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాస రెడ్డి, పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాని అందించే అభినందనలు తెలిపారు.

వీరితోపాటు మండలంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషనుల ఏర్పాటు హర్షనీయం

- యాదవ సంఘం మండల కార్యదర్శి

తోకల రాములు యాదవ్

నవతెలంగాణ-పెద్దకొతపల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినె ట్‌లో 16 కార్పొరేషన్లను ఏర్పాటు చేయ డం హర్షించదగ్గ విషయమని మండల యాదవ సంఘం కార్యదర్శి తోకల రాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓబీసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీతో పాటు ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు, పద్మశాలి, వైశ్య కలిపి కార్పొరేషన్లను ఏర్పాటు చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్లకు కేటాయించే డబ్బులు పథకాల పేరుతో పార్టీ కార్యకర్తలకు, రైతుబంధు, దళిత బంధు, తదితర పేర్లతో పేదలను మోసం చేసిందని ఆయన అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
శనివారం | మార్చి 16, 2024 | www.navatelangana.com

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ సర్వే

• కలెక్టర్ కోయ శ్రీ హర్ష కలెక్టర్



నారాయణపేటటౌన్ : ప్రస్తుత పరిస్థితిలో భూ సర్వే చేయడానికి అత్యాధునిక పరిజ్ఞానం ఉపయోగించాలని కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష అన్నారు. కొనుగోలు చేసిన డీజీపీఎస్ పరికరమును శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సర్వే అధికారులకు కలెక్టర్ అందజేశారు. దాని పనితీరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూముల సర్వే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసి హద్దులు నిర్ణయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా సర్వే అధికారి గిరిధర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదవిద్యార్థులకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ అండ

• అదనపు రెవెన్యూ కలెక్టర్ అశోక్ కుమార్



నారాయణపేటటౌన్ : పేద విద్యా ర్థులకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ అండగా ఉంటుందని జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశాలకు సంబంధించిన డిప్పును తీసి విద్యార్థిని ఎంపిక చేశారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఒకటవ తరగతిలో ప్రవేశం పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు అన్నీ ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : ఈ నెల 18వ తేదీ నుంజరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ ఛాంబర్లో 10వ తరగతి పరీక్షలపై కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి వచ్చే ఏప్రిల్ 1వ తేదీ వరకు జిల్లాలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు ఎస్.ఎస్.సీ. పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 7,678 మంది రెగ్యులర్ 95 మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, 38 పరీక్షా కేంద్రాలలో పరీక్షల పకడ్బందీ నిర్వహణకు 38 మంది చీఫ్ సూపర్డెంట్లు, 38 మంది డిపార్ట్మెంటల్ అధికారులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయి పర్యవేక్షణకు ఫ్లైయింగ్ స్క్వాడులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తహసీల్దార్లు పరీక్షా సమయాలలో సంబం ధిత పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించాలని, పరీక్షా సమయాలలో అంటే ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షా కేంద్రాలు, మండల ప్రధాన కార్యాలయాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు బందోబస్తుతో పరీక్షలు పూర్తయ్యాక ప్రశ్నాపత్రాలను తరలించాలన్నారు. జిల్లా లోని అన్ని పరీక్షా కేం ద్రాల వద్ద అవసరమైన మందులతో వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. పరీక్షా సమయాలలో పరీక్షా కేంద్రాలకునిరంతర విద్యుత్ సరఫరాను అందించాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ను ఆదేశించారు. సకాలంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం బస్సుల ఫ్రీక్వెన్సీని పెంచాలని, పరీక్షా కేంద్రాలకు అదనంగా ప్రత్యేక బస్సులను నడపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీ.ఈ.ఓ అబ్దుల్ ఘని, సంబందిత అధికారులు పాల్గొన్నారు.



వేసవి దుక్కులతో .. అనేక ప్రయోజనాలు

క్రిష్ణా : వేసవి దుక్కులతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. వేసవి దుక్కులు దున్నడంతో భూమి లోపల ఉండే వివిధ రకాల పురుగుల గుడ్లు, ప్యూపాలు చనిపోతాయని,కలుపును నివారించవచ్చని, ప్రాథమికంగా వేసవి దుక్కులతో తొలకరిలో పడే వర్షపు నీరు నేలలోకి బాగా ఇంకి భూగర్భ నీటి మట్టం పెరుగడంతో పాటు నేలలో తేమ నిల్వ శాతం వృద్ధి చెందుతుంది. నీరు బాగా ఇంకడంతో నేల గుల్లబారి విత్తనం నాటేందుకు అనుకూలంగా మారుతుందని ఏఓ సుదర్శన్గౌడ్ నవ తెలంగాణకు వివరించారు. తద్వారా మొలక శాతం పెరుగుతుందని, ముందు పంట మొదళ్లు, చెత్త ఆకులు, నేలలో కలిసి సేంద్రియ పదార్థంగా మారి నేల సారం పెరుగుతుందన్నారు. సాగు ఆరంభంలో చేసే కొన్ని పనులు దిగుబడిపై ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. పోషకాల పెంపు, నేలలోపలి గట్టి పొరలను పగులగొట్టడంతో మొక్కల వేరువ్యవస్థ లోపలికి చొచ్చుకుని వస్తాయని. వేరు వ్యవస్థ నేలలోకి బాగా విస్తరించడంతో మొక్కల ఎదుగుదలకు కావాల్సినంత తేమ పోషకాలు సమకూరుతాయి. దీంతో నాణ్యమైన దిగుబడి వస్తుంది. పంటలకు మేలు చేసే సూక్ష్మ జీవుల చర్యలను కూడా అభివృద్ధి పరిచేందుకు ఈ వేసవి దుక్కులు దోహదం చేస్తాయని తెలిపారు. లోతు దుక్కులతో పొలంలో ఉండే మొండి జాతి కలుపు మొక్కలైన గరిక, తుంగ తదితర దుంపలతో సహా పెకిలించడంతో అవి ఎండిపోయి కలుపు సమస్య తగ్గుతుంది.

పురుగుల నివారణ..

తొలకరి వర్షాలు పడిన వెంటనే భూమిని లోతుగా దున్ని కింది నేలను పైకి వచ్చేట్లు చేయడంతో నిద్రావస్థలో ఉన్న వివిధ పురుగుల గుడ్లు, ప్యూపాలు సూర్యరశ్మి తాకిడికి చనిపోతాయి. వేసవి దుక్కులతో వరి పైరును ఆశించే కాండం తొలుచు పురుగు మొక్కజొన్నలో వచ్చే పురుగుల ఉధృతిని తగ్గించవచ్చు.

తెగుళ్ల నివారణ..

భూమిలో ఉండి సాగుకాలంలో పైరును ఆశించే వివిధ రకాల శిలింద్రాలు వేసవిలో చేపట్టే లోతు దుక్కులతో ఎండ తాకిడికి చనిపోతాయి. తర్వాత పంట కాలంలో ఈ తెగుళ్ల తీవ్రత తగ్గుతుంది. ఉదాహరణకు వివిధ పంటల్లో వచ్చే తెగుళ్లను వేసవి దుక్కులతో తగ్గించవచ్చని ఏఓ తెలిపారు.

బహుజన రాజ్యాధికారమే.. కాన్సిరాంకు నిజమైన నివాళి

• జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి చంద్రశేఖర్



మక్తల్ : బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మన్యవర్ కాన్సిరామ్ 90వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండారి చంద్రశేఖర్ మాట్లాడుతూ కాన్సిరాం 1934 మార్చ్ 15న పంజాబ్లోని కావాస్పూర్లో జన్మించారని అన్నారు. కాన్సిరాం రక్షణ శాఖలో పనిచేశారని, ఏప్రిల్ 14 అంబేద్కర్ పుట్టిన రోజున సెలవు దినంగా రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఉద్యోగానికి రాజీనామా చేశరని పేర్కొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో కేంద్రం చేపట్టిన రాజ్యాంగ సమీక్షను తీవ్రంగా వ్యతిరేకించారు. రాజ్యాంగ రక్షణకు తోడ్పడ్డారని, 6 డిసెంబర్ 1978లో అంబేద్కర్ వర్ధంతి రోజు బామ్సేఫ్ ను ప్రారంభించారని తెలిపారు. అట్టడుగు వర్గాలను సమీకరించి డిసెంబర్ 6 1981 న డిఎస్4 (దళిత సోషిత్ సమాజ్ సంఘర్షణ సమితి) స్థాపించారని పేర్కొన్నారు. ఓట్ హమారా సీట్ తుమారా నహి చలెగా నహి చలెగా అనే నినాదంతో ముందుకు సాగారని అన్నారు. అంబేద్కర్ పుట్టినరోజు 14 ఏప్రిల్ 1984 బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించారని, బెహన్ కుమారి మాయావతిని నాలుగు సార్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని చేసినట్లు తెలిపారు. కాన్సిరాం అడుగుజాడల్లో అభినవ కాన్సిరాం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజ్యాధికారమే లక్ష్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తుతో ముందుకు సాగుతున్నారన్నారు. ప్రజలందరూ ఆర్ఎస్పీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అర్జున్ రాజ్ , జిల్లా మైనారిటీ కన్వీనర్ మహమ్మద్ అమీర్ , అసెంబ్లీ నాయకులు దేవర కృష్ణయ్య , ముదిరాజ్ మండల అధ్యక్షులు పరుశురాం , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం



మక్తల్ : ఐసీడీఎస్ పిలుపులో భాగంగా మార్చి 9 నుంచి 23 వరకు అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే దాసరి దొడ్డి 1,2 కేంద్రాలలో పోషణ పక్షం నిర్వహించారు. మక్తల్ సెక్టార్ సూపర్వైజర్ మల్లేశ్వరి ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో సేవలు అందుకుంటున్నా లబ్దిదారులు, 0 నుంచి ఆరు సంవత్సరాల పిల్లల వరకు, గర్భిణులు, బాలింతలకు సేవలు అందుతున్న సందర్భంలో ఈ నెల 9 నుంచి 23 వరకు పోషణ పక్షం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దాసరి దొడ్డి అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులు, బాలింతలు, రక్తహీనతతో బాధ పడుతున్న గర్భిణులు, బాలింతలు, పిల్లలు, మహిళల పట్ల అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బాలింతలు, గర్భిణులు అంగన్వాడి కేంద్రాలలో ఇస్తున్న ఆహార పదార్థాలను ఒకపూట భోజనం చేస్తూ మీరు అదనపు ఆహారంగా కూర గాయలు, పాలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఆరుసంవత్సరాల్లోపు పిల్లలు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 7 నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు పౌష్టికారమైన బాలమృతం, గుడ్లు అందిస్తున్నట్లు తెలిపారు, అంగన్వాడీ సెంటర్లో ప్రీస్కూల్ కార్యక్రమాలు, మధ్యాహ్న భోజన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బసవలింగమ్మ, సువర్ణ, చందపూర్ అంగన్వాడీ టీచర్ జయమ్మ, గర్భిణులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన ఉండాలి

• రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్కుమార్



నారాయణపేటటౌన్ : వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నారాయణపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫ రాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవ జీవితంలో వస్తు వినియోగం తప్పనిసరి అని, ఏదైనా ఒక వస్తువు కొని, ఆ వస్తువు నకిలీ లేదా నాసిరకం అయితే ఆ వస్తువుని అమ్మిన వ్యాపారి పై లేదా ఉత్పత్తి దారులపై వినియోగదారుల ఫోరంలో కేసు వేసి నష్టపరిహారం పొందవచ్చన్నారు. జెడ్పీ సీఈఓ శైలజ మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఈ చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.ఈ చట్టంపై జీసీడీఓ పద్మ నళిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఆరోగ్యశాఖ తర పున బిక్షపతి క్లుప్తంగా వివరించారు. అంతకుముందు వినియోగదారుల హక్కుల పై ఫోరం సభ్యుడు లడ్డి అశోక్, హజమ్మ బాలరాజ్ మాట్లాడుతూ కల్తీ రహిత సమాజాన్ని నిర్మించాలంటే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. బంగారం నుంచి మొదలు కొని పాలిథిన్ కవర్ వరకు ప్రతీ వస్తువుకు అది మంచిదా? లేక నకిలీ దా అని ధ్రువీక రించేందుకు హాల్ మార్క్, ఐఎస్ఐ లాంటి గుర్తులు ఉంటాయని, వాటిని చూసిన తర్వాతే మనం కొనుగోలు చేయా లని సూచించారు. పలువురు ఫోరం సభ్యులు, రేషన్ డీల ర్లు వినియోగదారుల హక్కుల చట్టంపై తమతమ అభిప్రా యాలను వెల్లడించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో వినియోగదారుల ఫోరం కోర్టును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై స్పందించిన పౌరసరఫరాల శాఖ అధికారి సుదర్శన్ మాట్లాడుతూ ఈ సమావేశంలో చర్చిం చిన అంశాలన్నిటిని కలెక్టర్కు నివేదించడం జరుగుతుందని, నారాయణపేటలో వినియోగదారుల ఫోరం కోర్టు ఏర్పాటు విషయాన్ని కలెక్టర్కు విన్నవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ రాజేశ్వరి, డీ సీ హెచ్ ఓ, వినియోగదారుల ఫోరం సభ్యులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎస్ఐ



నర్వ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు ధైర్యంగా,స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరి గిందని ఎస్సై మురళి అన్నారు.నారాయణపేట జిల్లా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం నర్వ మండల కేంద్రం తో పాటు సమస్యా త్మక గ్రామాలైన లంకాల,రాంపూర్ గ్రామాలలో మరికల్ ఎస్సై మురళి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు సోమవారం సాయ ంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై గారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగిం చుకోవా లన్నారు. పార్లమెంట్ ఎలక్షన్స్ కు సంబం ధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతు ందని, ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియో గించుకో వాలన్నారు. కార్యక్రమంలో తంతంతంతంతంతంతపోలీసులు, ఐటీబీపీ కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, నర్వ మరికల్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఉట్కూర్: మండలంలోని కొత్తపల్లి గ్రామప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్గా, కార్తిక్ డీఈవోగా అక్షయ, ఎంఈఓగా బాలగోవర్ధన్,హెడ్మాస్టర్గా మానస తోపాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యా యులు గోపాల్ మాట్లా డారు. గ్రామస్తులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాఠశాలలను సందర్శించి విద్యా ర్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్వేత , వాలంటీర్ శేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణా : మండలకేంద్రంలోని జ్ఞాన సంగమ ప్రాథమిక ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ హాజరై విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్ అంశాలపై పలుసూచనలు చేశారు. పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థు లకు పాటలు బోధించడం చాలా సంతోషమని, దీంతో నిజ జీవితంలో సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎర్పర్చుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని అన్నారు.

బీసీ భవన్ నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి



మక్తల్ : నియోజకవర్గకేంద్రంలో బీసీ భవన్ నిర్మించాలని కోరుతూ బీసీ నాయకులు శుక్రవారం మక్తల్ ఎమ్మెల్యేవాకిటి శ్రీహరికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బీసీ కులగణనతో పాటు అన్ని కులాల జనగణన చేపట్టాలని, బీసీ గణన చేపట్టిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, బీసీ కార్పొరేషన్ కు రూ.1000 కోట్ల బడ్జెట్ కేటాయించి బీసీలు ఆర్థికంగా ఎదిగేటట్లుగా కృషి చేయాలని కోరారు. బీసీలకు చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం.. రిజర్వేషన్లకై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడీ తీసుకువచ్చి చట్టసభల్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కురుమయాదవులకు గొర్రెల పంపిణీ చేయడానికి కట్టిన డీడీలద్వారా గొర్రెల పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తూ మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా.గత ప్రభుత్వానికి చెల్లించిన డీడీల ఆధారంగా. గొర్రెలను పంపిణీ చేయాలన్నారు. మహిళలకు అభయాస్తం పథకాన్ని పునరుద్దరించాలని, తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద మహిళలు అభయహస్తం పథకాన్ని గతంలో కట్టారు అట్టివారికి ఎలాంటి డబ్బులు చెల్లించలేదని, మళ్లీ అభయహస్తం పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కె రామాంజనేయులు గౌడ్ , రాష్ట్ర కోశాధికారి.జి. రంగప్ప యాదవ్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కుమ్మరి రాజు, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎం .లింగం గౌడ్ , నారాయణపేట జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ ముదిరాజు, మక్తల్ నియోజకవర్గం కన్వీనర్ సత్యనారాయణ , నియోజకవర్గ యువత అధ్యక్షులు. అశోక్ గౌడ్ , మండల నాయకులు రవికుమార్, తిరుమలేష్, గంప మల్లేష్ , కృష్ణ, జి. చిన్న కృష్ణ , యు. లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

పశువులకు విధిగా టీకాలు వేయించాలి

– పశుసంవర్ధక శాఖ సిబ్బంది లింగన్న



క్రిష్ణా : కాలానుగుణంగా వచ్చే వ్యాధుల నుంచి పశువులను సంరక్షించుకునేందుకు విధిగా టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ సిబ్బంది లింగన్న రైతులకు సూచించారు. మండలంలోని గుడెబల్లూర్ గ్రామంలో శుక్రవారం పాడి పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు, గ్రామంలోని 355 గేదె, పశువులకు టీకాలు వేశామన్నారు, మండలంలో గత 15 రోజుల నుంచి టీకాలు వేసే కార్యక్రమం ఆయా గ్రామములో కొనసాగుతుందని, ఇంకా మిగిలి ఉన్న రైతులు తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర హన్మంతరావు, రామకృష్ణ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం

నారాయణపేటటౌన్ : వేసవి ఎండలు తీవ్రంగా ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం పాఠశాలలను శుక్రవారం నుంచి ఒంటి పూట బడి నిర్వహిస్తున్నట్లు పాఠశాల హెచ్ఎం వై. జనార్ధన్రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు చాలా మంది ఉదయం అల్పాహారం తీసుకొని రాకపోతే కలిగే ఇబ్బంది తొలగించాలని అలోచించి కొంతమంది సహాయంతో శుక్రవారం నుంచి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లక్ష్మీపూర్ లో అల్పాహారం విద్యార్థులకు అందించడం ప్రారంభించినట్లు పాఠశాల హెచ్ఎం జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి భాను ప్రకాష్ మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులు ఉదయం ఇంటి దగ్గర అల్పాహారం సరిగ్గా తీసుకోక పోవడం జరుగుతుందని అందుకు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లక్ష్మీపూర్లో ప్రతి రోజు అల్పాహారంను దాతల సహకారంతో ఏర్పాటు చేయడం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం కు సహాయం చేసిన వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శనివారం | మార్చి 16, 2024 | www.navatelangana.com

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



గట్టు : మండలంలోని అంతంపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గదులలో విద్యా ర్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా రాఘవేంద్ర, డీఈఓ గా అనూష , ఎంఈఓగా ఈరమ్మ , ప్రధానోపాధ్యాయులుగా లక్ష్మిల వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా ఎంపీపీ విజయకుమార్ హాజరై మాట్లాడుతూ గట్టు మండలంలో విద్యాభివృద్ధి కోసం తనవంతు సహాయ, సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అంతంపల్లి పాఠశాలకు తగిన విధంగా తోడ్పాటును అందిస్తానని అన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతగా పాఠశాల ఉపాధ్యాయులు ఎంపీపీ, మాజీ సర్పంచ్ ఆంజనేయుడు గౌడ్ పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు ,ఉపాధ్యాయులు పరుశరాములు, అశోక్, ఎం వీ ఎఫ్ వాలంటీర్ దానయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ..

- వ్యక్తికి తీవ్ర గాయాలు - ఆస్పత్రికి తరలింపు



ధరూర్: రెండు ద్విచక్రవాహనాలు ఎదురుపడి ఢీకొన్న సంఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ధరూర్ మండలంలోని గుడ్డెందొడ్డి గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. నెట్టెంపాడు గ్రామానికి చెందిన యువకుడు శేఖర్ (18) ధరూర్‌కు వెళ్తుండగా గుడ్డెం దొడ్డి, మన్నాపురం మార్గమధ్యలో ఎదురుగా బైక్‌ను ఢీకొంది. నెట్టెంపాడు శేఖర్ బలమైన గాయాలయ్యాయి. కుడి కాలు విరగగా చికిత్స కోసం గద్వాల ఆసుపత్రికి తరలించారు.



తాటి ముంజలు.. ఆరోగ్యానికి మేలు

గట్టు : తాటిముంజలు సౌత్ ఏసియా, సౌత్ ఈస్ట్ ఏషియాలకు చెందింది. వీటిని ఇంగ్లీష్ లో ఐస్ ఆపిల్స్ అని పిలుస్తారు. వేసవి కాలంలో మాత్రమే దొరికే ఈ ముంజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో విటమిన్- ఏ.బీ.సీ, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం, కాల్షియం. విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. శరీరంలోని ఉష్ణోగ్రత తగ్గి జీర్ణక్రియ పెరుగుతుంది. గ్యాస్, ఎసిడిటి, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి రిలీఫ్ ఇస్తుంది. ఈ తాటి ముంజల్లో కొవ్వు పదార్థాలు తక్కువ. అందుకే చిన్నపిల్లలకు, హార్ట్, షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తాయి. వీటిల్లో నీటి శాతం ఎక్కువ ఉండటం వల్ల వేసవిలో వడదెబ్బ తగలకుండా చేస్తాయి. ఇవి బాడీ టెంపరేచర్ను తగ్గించి, శరీరాన్ని చల్లబరుస్తాయి. డీహైడ్రేషన బారిన పడకుండా చేస్తాయి. శరీరబరువు తగ్గించడంలో సాయపడతాయి. చెడు కొలెస్ట్రాల్ తగ్గి, మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. వీటిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. అందువల్ల రక్తపోటు అదుపులో ఉండి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. శరీరంలోని హానికర వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయి. లివర్ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఆడవాళ్లలో బ్రెస్ట్ క్యాన్సర్ ముప్పు తగ్గిస్తుంది. క్యాన్సర్ కణాలను అడ్డుకోవడానికి ఉపయోగపడతాయి. ట్యూమర్, బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను డెవలప్ చేసే పెట్రో కెమికల్స్, ఆంథో సయానిన్స్ వంటి వాటిని తొలగిస్తాయి.గ్లూకోజ్ స్థాయిని పెంచి శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూటివ్ లను బ్యాలెన్స్ చేయడంలో ముంజలు కీలక పాత్ర పోషిస్తాయి. వేసవిలో ఎండ కారణంగా వచ్చే వికారం, వాంతులు, చికెన్ పాక్స్ను నివారిస్తుంది.

ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు : ఎస్పీ

- ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు 20 బారికెడ్స్‌ను అందజేసిన కాసం ఫ్యాషన్ షోరూం యాజమాన్యం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ రితిరాజ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ క్రమబద్దీకరణకు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు . పబ్లిక్ సర్వీస్ లో బాగంగా ట్రాఫిక్ పోలీస్ విభాగానికి కాసం ఫ్యాషన్ షోరూం ముందుకూ వచ్చి 20 ట్రాఫిక్ బారికెడ్స్ ను అందించడం అభినందనీయం అనీ , ట్రాఫిక్‌ను నియంత్రించడం లో బాగంగా ట్రాఫిక్ మళ్లింపునకు, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ట్రాఫిక్ పోలీస్ విభాగానికి బారికెడ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అలాగే జిల్లా లో నేర నియంత్రణకు, నేర చెదనకు ఎంతగానో ఉపయోగ పడే సీసీ కెమెరాలను మరిన్ని ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణలో బాగంగా సీసీ కెమెరాలు ఎర్పాటు చేసి జిల్లా పోలీస్ కార్యాలయంలోకి పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసందానం చేసినట్లు తెలిపారు. శాంతి భద్రతలకు సంబంధించి నిఘా, భద్రతను పర్యవేక్షించడంతో పాటు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి సీసీ కెమెరాలతో ఆటోమేటిక్ చలాన్లు విధించడం జరుగుతుందని, వాహన దారులు ట్రాఫిక్ ఉల్లంఘన చేసి విలువైన డబ్బును వృథా చేసుకోవడమే కాకుండ రోడ్డు ప్రమా దాలకు గురికావద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ ఉల్లంఘించిన వారికి ఆటోమేటిక్ జరిమానాలు జనరేట్ అవుతాయని, ట్రిపుల్ రైడింగ్ లో పిల్లలను తీసుకపోతున్నాం, బంధువులను తీసుకపోతున్నాం, ఇతరులను తీసుకపోతున్నాం అనే దానికి మినహాయింపు ఉండదనే విషయాన్ని వాహనదారులు గ్రహించాలని ఎస్పీ పేర్కొన్నారు. వాహనదారులు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడవద్దని, ట్రిపుల్ రైడింగ్‌లో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. వాహనదారులు నో హెల్మెంట్, సెల్ ఫోన్ వాడకం, ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ తదితర ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి రోడ్డు ప్రమాదాలకు గురై శిక్షలకు గురికావద్దని సూచించారు.

బానావత్ చందు చారిటబుల్ ట్రస్టు ద్వారా హనుమాన్ ఆలయానికి విరాళం



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని ఆలయాలకు విరాళాలు ఇచ్చేందుకు దాతలు ముందుకు రావాలని బానావత్ చందు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డా. భీమ్‌లాల్ అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామంలోని నూతన హనుమాన్ శ్రీ ఆంజనేయ స్వామి గుడి అభివృద్ధికి విరాళం బానావత్ చందు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డా. భీమ్‌లాల్ తనవంతు సాయంగా రూ.10 వేలు, గడ్డమీది తండా మాజీ ఉప సర్పంచ్ శేశ్య నాయక్‌కు అందజేశారు. కార్యక్రమంలో సూర్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

- శంకర్‌పల్లి కమిషనర్ జి.శ్రీనివాస్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

మున్సిపల్‌లోని ప్రజలందరూ సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ తెలిపారు. శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఇండ్లకు 15శాతం, దుకాణాలకు 30శాతం టాక్స్‌లను నిర్ణయించినట్లు వివరించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఉన్న ఇండ్లకు సమానంగా టాక్స్‌లను నిర్ణయించినట్లు తెలిపారు. రామంతపూర్‌లో గతంలో 40శాతం టాక్స్ ఇండ్ల నిర్మాణాలకు ఉండగా, ప్రస్తుతం 15శాతం నిర్ణయించినట్లు వివరించారు. మున్సిపల్ పరిధిలో అందరూ సకాలంలో టాక్స్‌లు చెల్లిస్తే రూ.4 కోట్లు వసూళ్లు కానున్నట్టు వివరిం చారు. దాన్ని మున్సిపల్ అభివృద్ధికి ఖర్చు పెట్టొచ్చని వివరించారు. దుకాణాల టాక్సుల విషయంలో 14 మంది కోర్టుకు వెళ్లగా వారందరికీ మున్సిపల్ చట్టాల కనుగుణంగా టాక్స్‌లు సవరించినట్లు తెలిపారు. పట్టణ ప్రజలందరూ సకాలంలో టాక్స్‌లను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆయనతోపాటు మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయరాజ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో ట్రాన్స్‌ఫార్మర్ సమస్య పరిష్కారం



నవతెలంగాణ-కొందుర్గు

కొందుర్గు మండల పరిధిలోని పులుసుమామిడి గ్రామంలోని నీలంబాయ్ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ అమర్చారు. గతంలో రైతులు కరెంట్ సరిపోకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతుండగా, ట్రాన్స్‌ఫార్మర్ కావాలని ఎమ్మెల్యేను కోరాగా, రైతుల ఇబ్బందులను గమనించి 100 అస్పర్ల ట్రాన్స్‌ఫార్మర్ అమర్చాడానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహాయ సహకారలు అందజేశారు. దీంతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు కతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ కొందుర్గు మండలాధ్యక్షులు కృష్ణారెడ్డి, ముఖ్య నాయకులు అమర్నాథ్‌రెడ్డి, జాంగిర్‌లు శుక్రవారం ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, మైపాల్ రెడ్డి, బలవంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, పెంటరెడ్డి, మల్లారెడ్డి, బాలకృష్ణ, సత్యనారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుపై ఖండన

- బీఆర్ఎస్ కల్వకుర్తి అధ్యక్షులు, భారత జాగృతి నాయకులు గణేష్



నవతెలంగాణ-తలకొండపల్లి

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుపై తీవ్రంగా ఖండిస్తున్నామనీ బీఆర్ఎస్ కల్వకుర్తి అధ్యక్షులు, భారత జాగృతి నాయకులు దారమోని గణేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కల్వకుర్తి నియోజక వర్గంలోని ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ ఎమ్మెల్సీ, భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు,కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని నివాసంలో ఐటీ,ఈడీ అధికారులు ఉదయం నుంచి అక్రమంగా ఇంట్లోకి చొరబడి దాడులు చేసి అరెస్టు చేయడాన్ని భారత జాగృతి ,బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం విషయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుప్రీం కోర్టులో పిటిషన్ ఉండగానే సుప్రీం కోర్టు తుదితీర్పు రాకముందే, ఎమ్మెల్సీ కవిత అక్క ఇంట్లో ఈడీ, ఐటీ దాడులు చేసి, అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. గతంలో సుప్రీంకోర్టు స్వయంగా కవిత పైన ఇలాంటి అరె స్టులు గానీ, ఎంక్వయిరీలు గానీ, దాడులు గానీ చేయకుండా సుప్రీం కోర్టు చెప్పిన కోర్టు తీర్పుని గౌరవించకుండా బీజేపీ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభు త్వం కలిసి బీఆర్ఎస్ పార్టీని అణిచివేయాలనే కుట్ర చేసినట్టు చెప్పారు. గౌరవ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు కూతురు ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసి, త్వరలో నిర్వహించబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కవిత అరెస్టును సాకుగా చూపి గెలవాలని బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నాయనీ ఆరోపించారు. ఈ అక్రమ అరెస్ట్‌ను వెంటనే రద్దు చేసి కవిత అక్కను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పౌష్టికాహారంతో రక్తహీనత దూరం

- సూపర్‌వైజర్ మమత
- మహిలకు పౌష్టికాహారంపై అవగాహన





నవతెలంగాణ-తలకొండపల్లి

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుని రక్తహీనత తగ్గించుకోవాలని సూపర్‌వైజర్ మమత తెలిపారు. శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని సెక్టర్‌లోని గర్భిణీలు, బాలింతలకు రక్తహీనత తగ్గించడానికి విటమిన్స్, ఐరన్ మాత్రాలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తంలో ఐరన్ తక్కువగా ఉండటం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని అన్నారు. రక్త హీనత ఉన్న వారు ఆకుకూరలు, బెల్లం, పాలు, క్యాబేజీ, మాంసం, కాలేయం వంటి వాటిని పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో నిర్దేశించబడిన రోజులలో హీమోగ్లోబిన్ స్థాయిని పరీక్షించే సేవలు అందుబాటులో ఉన్నాయి. ఆ రోజుల్లో తప్పక పరీక్ష చేయించుకోవాలనీ, ఒక వేళ అందుబాటులో లేనట్లయితే ఏరియా ఆస్పత్రిలో కానీ ఏదేని పరీక్షా కేంద్రాల్లో చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఐరన్ , ఫోలిక్ ఆసిడ్ ఆహార పదార్థాలు ఎక్కువగా తినాలని వివరించారు. ప్రతి రోజూ ఒక గ్లాసు పాలు, గుడ్డు, ఏదో ఒక్క సమయంలో పండ్లు కూడా తీసుకోవాలన్నారు. పోషక విలు వలు ఉన్న ఆహారం తీసుకోవాలని గర్భిణులు, బాలింతలు తీసుకోవాలని వెల్లడించారు. అనంతరం చిన్న పిల్లల తల్లులకు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణులకు, భర్తలు, తండ్రి, అత్తమామలు తదితరులకు కమ్యూనిటీ సభ్యులు, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలతో సహా కుటుంబ సభ్యులకు పోషకాహార అంశంపై అవగాహనా కల్పించినట్టు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అరుణ, స్వరూప, యాదమ్మ, అనసూయమ్మ, అంతుల్, గిరిజ, చంద్రకళ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారమే దేశ ప్రగతికి సోపానం

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిరుమల



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్మల ఆధ్వర్యంలో శుక్రవారం పోషకాహారం, చిరుధాన్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిరుమల హాజరయ్యారు.అనంతరం గర్భిణులకు, బాలింతలకు చిరుధాన్యాలు, పోషకాహారం తీసుకోవడం పట్ల అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు చిరుధాన్యాలను ఏ మోతాదులో తీసుకోవాలి, ఏ సమయంలో ఎలా తీసుకోవాలనే విషయంపై వారికి అవగాహన కల్పించినట్టు తెలిపారు. గర్భిణులు, బాలింతలు పోషకాహారం, చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ నిర్మల, ఆశావర్కర్ మాధవి, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యాట నర్సింహ జన్మదిన వేడుకలు

- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మక్తమాధారం మాజీ సర్పంచ్ యాట నర్సింహ ముదిరాజ్ జన్మదిన వేడుకలను శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యాట నర్సింహ అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. అదేవిధంగా వృద్ధులకు, స్థానిక ప్రయివేట్ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నర్సింహ ముదిరాజ్ జన్మదిన వేడుకల్లో భాగంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యాట నర్సింహ ముదిరాజ్ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, రాష్ట్ర రాజకీయాల్లో మరింత ఎత్తుకు ఎదిగి ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, మాజీ సర్పంచ్ యాదయ్య, నాయకులు మధు, క్యామ రాజేష్, భాను కిరణ్, ఏరోళ్ల శ్రీకాంత్, శేఖర్ గౌడ్, మహేష్, తిరుపతిరెడ్డి, చంద్రశేఖర్, ప్రవీణ్ గౌడ్, బాలకృష్ణ, పవన్, కళ్యాణ్, దర్శన్, నరేష్, శ్రీను, శ్రీశైలం, లక్ష్మణ్, సేవ్య, రవి, మోహన్, కిషోర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీపల్లిలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందజేత : లింగారం సురేష్ గౌడ్

నవతెలంగాణ-కొత్తూరు

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదిన వేడుకలు మండలం లోని ఎస్‌బీపల్లి గ్రామంలో లింగారం సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే జన్మదిన పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమం కుమ్మరి గూడెం శ్రీశైలం, ఎమ్మె శ్రీశైలం, పడకంటి హన్మంత్, లింగారం శ్రీశైలం, ఎమ్మె ప్రవీణ్, అంబటి విష్ణు, అంబటి శ్రీశైలం, అంబటి నందు, అంబటి వెంకటేష్, అంబటి సురేష్, సున్నాల సాయి, ఏషామోని లింగం, అంబటి రవి, సున్నాల మణికంఠ, అంబటి నవీన్, పడకంటి చందు, అంబటి శ్రీకాంత్, అంబటి మధు, అంబటి బన్నీ పాల్గొన్నారు.



మల్లాపూర్ వాగులో పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-కొత్తూరు

మల్లాపూర్ వాగులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లాపూర్ గ్రామానికి చెందిన తంగేడుపల్లి కిష్టయ్య (55) కూలి పని చేస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. గురువారం సాయంత్రం చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి వాగులో పడిపోయాడు. చీకటి పడడంతో ఎంత వెతికినా ఆతని ఆచూకీ లభించలేదు. తిరిగి శుక్రవారం గ్రామానికి చెందిన కొంతమంది ముందుకు వచ్చి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. నాలుగు గంటల పాటు గాలింపు చర్యలు చేపట్టిన అనంతరం మృతదేహం లభించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భార్య తంగేడిపల్లి రాములమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ప్రాథమికంగా చదివితే మంచి ఉత్తీర్ణత సాధించవచ్చు



నవతెలంగాణ-తలకొండపల్లి

విద్యార్థులు ఒత్తిడిని వదిలేసి ప్రాథమిక ప్రకారంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించ వచ్చునని కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని అక్ష రం ఉన్నంత పాఠశాలలోని పదోవ తరగతి విద్యా ర్థులు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ తరగతి గదుల్లోనే నిర్మాణమవుతుందనీ, ప్రస్తుత పోటి ప్రపంచానికి తగ్గట్టు మన స్కిల్స్‌ను మార్చు కోవాలన్నారు. ఏకాగ్రతతో చదివితే సాధించ లేనిదేమీ లేదని, సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యా ర్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రుల పేర్లు, పాఠశాలతో పాటు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పది పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. అక్షరం పాఠశాల చదువుతున్న పదో తరగతి విద్యా ర్థులు తప్పనిసరిగా మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం పలు విద్యా ర్థులు సంద ర్శించిన సంస్కృతిక కార్యక్రమాలను పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యా యులు సరిత, నసీం, దీప్తి, స్వాతి, ధరణి, రాధిక, భవానీ, విమల, దివ్య, సమ్రిన్, అశ్విని, సురేష్, సందీప్, మమత, పత్రిక మిత్రులు నవతెలంగాణ కాలే శేఖర్, మనతెలంగాణ వెంకట్ రెడ్డి, రాజు ,మహేష్ విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.